# చీకటి జీవితము

రచన :
శ్రీ వద్దిపర్తి సూర్యనారాయణ.

తైన శక్తి సామర్థ్యాలతో ప్రపంచాన్ని విభ్రాంతిపరచే వారు కొందరు. తమ జీవితములో చెడును మరచి, మంచిగా తిరుగుదామన్నా నేటిసమాజము ఆ యువకులను గుర్తించాలి.

తూర్పునుండి సూర్యకిరణములు సోకగానే అరుణ కాంతులతో దిక్కులు ఎర్రబారింది.

పున్యాంగణలు వాకిళ్ళలో కల్లాపుజల్లి ముగ్గులు పెడుతున్నారు. ఊరు మేలుకొంది. ప్రజలు తమ పనులలో జొరబడుతున్నారు. దూరంగా ఎక్కడో తొలికోడి కూసింది.

ఒక పెద్దమనిషి బస్సెక్కి పోతుండగా, ఆ తొందరలో ఆయనపర్సు ఎవరో కొట్టేశారు.

కొంతదూరంపోయాక పక్కస్టేండులో దిగి జేబులో పర్సు చూసుకుంటే లేదు. వెంటనే అతను పోలీసుస్టేషనుకు వెళ్ళాడు. ఇంతలో ఒక యువకుడు ఆ స్టేషనులో ఉన్న పెద్దమనిషితో-

'ఈపర్సు తీసుకోండి. సన్నేం చేస్తారో చేయండి. నేరం ఒప్పుకున్నాను' అన్నాడా యువకుడు.

చేతిలో నోట్లు టేబులుమీద పెడుతూండగా, సబ్ ఇన్స్పెక్టరు తెల్లమొహం వేశాడు, అతను లెక్కపెడితే 3 వేల రూపాయిల విలువగల నోట్లున్నాయి అకట్టలో.

ఇన్నేళ్లల్లో తన సర్వీసులో ఇలా ఒక జేబుదొంగ, తనంతట తానువచ్చి డబ్బు వాపసు ఇవ్వడమేగాక, నేరంకూడ ఒప్పుకోడం ఇదే మొదటిసారి, అని అనుకుంటున్నాడు ఇనస్పెక్టరు తనలో తను. ఇతనేం పిచ్చివాడు కాదుకదా, అని ఎగాదిగా చూసాడు ఇనస్పెక్టర్ ఆ యువకుడ్నీ ?

కాని ఆ యువకుడు నిచ్చలంగా యున్నాడు.

పోయినడబ్బు తెచ్చియిచ్చిన ఆ యువకుని చూసి, సంతోషించి, ఆ పెద్దమనిషి, సార్, ఇతన్ని వదలిపెట్టండి, ఇతను చాల మంచివాడు అని చెప్పాడు.

అయ్యా నాకు కనీసం ఏడాది జైలుశిక్ష పడుతుందని తెలిసి వచ్చాను. అంతేకాదు ?

''నేను ఇలాంటినేరాలు మరికొన్ని చేసాను. అవన్నీ కోర్టులో ఒప్పుకునేందుకు సిద్ధంగానేయున్నాను కూడా' అన్నాడా యువకుడు.

తను నేరం చేసికూడ ఒప్పుకొన్నాడంటే, ఇంత చిన్నతనములోని అనుభవించిన ఇతని జీవితగాధను చెప్పమన్నాడు ఇనస్పెక్టరు.

* * *

అప్పుడా యువకుడు సార్, నాపేరు మోహన్ ; మా తండ్రి కోర్టులో లాయరుగా పనిచేసేవారు. ఆ తరువాత ప్రభుత్వ ఉద్యోగిగా స్థిరపడ్డాడు. తల్లి దండ్రులకు వ్యతిరేకంగాను, పెద్దల అభీష్టానికి విరుద్ధంగాను, మతాంతర వివాహాన్ని చేసుకొని, మా కులస్తులందరికి దూరమైనారు.

వాళ్ల ఏకైకసంతానమే నేను. మాది సామాన్యమైన కుటుంబము. మాతల్లి కొస్త డబ్బున్నకుటుంబానికి చెందినది. ఆ ప్రభావము మా సంసారముమీద పడుతూవుండేది.

అయినా మాతండ్రి ముకుందరావుగారు, మంచితనము వలన సంసారం సర్దుకుపోతూ ఉండేది.

అనుకోకుండా కొంతకాలానికి, బ్లడ్ ప్రెసరుతో నాన్న మంచాన్న పడ్డాడు. అతని భార్య లలిత. (మాతల్లి) అహంకారి. భర్తను నిర్లక్ష్యంగా చూసేది.

జబ్బువలన అతని శెలవులన్ని అయిపోయాయి. నెలానెలా వచ్చేజీతంకూడ ఆగిపోయింది.

వారికి ఆస్తి పాస్తులంటూ సరిగా లేవు. బంధువర్గంతో సత్సంబాధాలు లేవు.

తల్లిమాత్రం జీవితానికి దర్జాగా అలవాటుపడ్డ మనిషి. దుబారాఖర్చు దారి.

ఇదివరకూ లాయరుగా వుండేటప్పుడు, న్యాయశాస్త్ర విషయాలుగురించి చిన్నచిన్న వ్యాసాలు వ్రాసి పత్రికలకు పంపి, వాటితో వచ్చే కొద్ది ప్రతిఫలంతో సంతృప్తి పడేవారు.

కాని పత్రికలు ఇచ్చేది నెలకు నాలుగురోజులకు సరిపో యేదిగాదు. అయినా సంసారం సుఖంగానే గడచిపోయేది. ఇంట్లో అందరూ రెండుపూటలు తింటూనే వున్నాం.

అందుకు కారణం? రామేశ్ అనే పెద్దమనిషి, అతని తల్లి దగ్గరబంధువు. లోగడ ఆమెను వివాహమాడాలనే ప్రయత్నించి విఫలుడైనవాడు. చేతినిండా డబ్బున్నవాడు. జల్సారాయడు. యిపుడు ఆడబ్బు లలితకు, రమేశ్ రాక పోకడలతో సంసారం ఆర్థికసమస్యలు అడుగున పడ్డాయి.

ఈసంగతి తండ్రికి తెలుసు. కాని, ఏమి అనలేని, ఏమి చెయ్యలేని నిస్సహాయస్థితిలో ఉన్నాడతను.


*　　*　　*

మోహన్ మెట్రిక్ చదువుతున్నాడు. స్కూలులో అందరికన్నా తెలివైనవాడు అని మేష్టరూ చెపుతూ ఉండే వాడు. దానికి ముకుందరావు తనకొడుకు ఫస్టుక్లాసులో ప్యాసవుతాడని గట్టి నమ్మకము.

ఆశలన్ని అతనిమీద పెట్టుకొన్నాడు. ఈ మెట్రిక్ పూర్తయితే ఏదైన కొద్దికాలపు ట్రెయినింగ్ ఆ తరువాత ఉద్యోగం. అంతటితో తమకష్టాలు గట్టెక్కినట్టే, అను కొనేవాడు. కానీ, ఒకరోజున ఇంట్లో అగ్నిపర్వతం పగి లింది. ఆరోజు రమేశ్ మామూలుగానే వచ్చాడు. ఆ పెద్ద మనిషి రోజూ వస్తుంటాడని తెలుసు. తనవద్దకు రాకున్న ఆ కారుచప్పుడునుబట్టి అతను గుమ్మంలో కాలుపెట్టగానే, ఇంటినిండా వ్యాపించే సెంట్లు, పౌడర్లు, వాసనలుబట్టి ఆ సంగతి తెలుసుకొన్నాడు తండ్రి. కాని, ఈరోజు సరాసరి తండ్రిదగ్గరకే వచ్చాడు రమేశ్, ఈరోజు మోహన్ పరీ క్షలు అయిపోతాయి. రేపు లలితను, మోహనును స్థలం మార్పుకోసం అలా ఏ ఊరికేనా తీసుకువెళ్ళ వద్దామను కొంటున్నాను, ఏమంటారు? అన్నాడతను, నిస్సంకో చంగా.

ఏమనగలడు, తండ్రి లోపలే మదనపడిపోయేడు. నీయిష్టం, ఆమె యిష్టం - కాని బాబుమాత్రం వద్దు?

Grams: "SHIVAJITEX"　　Phone: 23616




**T. MARIMUTHU**
Handloom Weaving Factory
SELLUR, MADURAI-625 002.

టి. మారిముత్తు
హేండ్‌లూమ్ వీవింగ్ ఫ్యాక్టరి,
సెల్లూర్ : : మధురై-625 002.

వాడిని యిక్కడ ఉంచండి అనిమాత్రం అనగలిగేడు.

ఈమాటలు విన్న తల్లి తుపానులాగ దూసుకువచ్చింది. ముందుకు ఏం, ఎందుకు వద్దు? వాడు నావెంట ఎందుకు రాగూడదు. నేనేం చెడిపోయినదాన్నా? రమేష బాబు అంత అభిమానంగా అడుగుతుంటే మీరిలాగేనా! అనేది?

ఇంతకాలం మనల్ని ఆదుకొంటున్న రమేశబాబుని ఇలాగేనా నొప్పించేది, అని విరుచుకుపడింది ఆమె.

ఆమాటలకు విలవిల లాడిపోయాడు తండ్రి, అవు నవును, నీవు చెప్పేది నిజమే అని ఊరకుండిపోయాడు.

ఆఖరురోజు పరీక్ష శ్రద్ధగా పక్కగదిలో కూర్చుని చదువుకుంటున్న మోహన్ విన్నాడీ రగడంతా!

ఆ మర్నాటినుండి తండ్రి భోజనం మానేయడంగూడా గమనించేడు. తండ్రి అంటే పడిచచ్చే ఆ పసివానిహృద యం విలవిల లాడిపోయింది.

నేనేం పనిచేయలేనా? నాన్నను పోషించలేనా? మంచి మందును ఇప్పించి బాగు చేయించలేనా?

నాన్న ఇలాగే కొన్నిరోజులుంటే ఆయనగతి ఏమి కాను, అని వాపోయాడు.

ఆరోజు ఆఖరు పరీక్ష రాసేసి, అర్ధరాత్రే యింటినుండి మాయమయ్యాడు.


నాన్న? మళ్ళీ వస్తాను. నిన్ను బ్రతికించుకుంటాను అని ఓ ఉత్తరము వదలిపెట్టాడు. తండ్రిదగ్గర పడేసేడు,

అభిమన్యుడు పద్మవ్యూహాలలోకి దూకినట్లు పదిహే డేండ్ల మోహనుడు వింత సమరంలోకి దిగాడు.


కాని, నరకం అంటారే, అది మరెక్కడో లేదు. అది అర్థం కావడానికి ఎన్నిరోజులో పట్టలేదు, ఆ పసిహృద యానికి. మోహనకు ఉద్యోగం ఇచ్చినవాడు ఎవడూ లేడు, ఈ పసి మోహనుని అనుమానంగా చూడనివాడు లేడు.

వారంరోజులు అలా కేవలం బజారు పంపుతాలూకా నీళ్ళతో బతికేడు? చివరికో కిరాణషాపులో లెక్కలు రాపి పెట్టేందుకు కుదిరేడు. నెలకు 100 రూపాయల జీతానికి.


"SELEKT"
Motors
and
Pumps
IS: 325



For :- EFFICIANCY, ECONOMY
AND TROUBLE FREE SERVICE



Macufactured by :
CHITRA INDUSTRIES
COIMBATORE - 641005
Grams: "SELEKT PUMP" Phone: 44548
: సేల్స్ బ్రాంచ్ :
చిత్రా యిండస్ట్రీస
5-1-446, రాణిగంజ్
సికిందరాబాద్-3 (ఎ. పి.) ఫోన్ : 77826
డిస్ట్రిబ్యూటర్స్ :
లక్ష్మి ఏజెన్సీస్
రాణిగంజ్ : : సికిందరాబాద్-3.

## 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్సు. ఎ. హబీబిర్ రహమాన్ అండ్ సన్సు గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు, అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్, బెల్జియం, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశపెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

అత్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాకరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మకమే ఏర్పడ్డది. ప్రాచ్య పాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.

మొట్టమొదటిసారిగా తన సంపాదన, మొదటినెల జీతం అందగానే పొంగిపోయాడు.

ఓహో! నరకమే కాదు, స్వర్గంకూడా ఉందన్నమాట. అనుకొన్నాడు, ఆరోజు సరాసరి పోష్టాఫీసుకువెళ్ళి, అందులో 50 రూపాయలు తండ్రికి మనియార్డరు చేసాడు. నాన్నా! నాగురించి చింతించవద్దు? ఈడబ్బుతో మంచి మందులు కొను? పళ్లు తెప్పించుకో, త్వరగా కోలుకో. నెలనెలా పంపుతాను అని జాబు వ్రాసేడు—

ఆమర్నాడే ఉద్యోగం ఊడింది. షాపులో గల్లాపెట్టెలో 50 రూపాయలు తగ్గాయి. ఇంకెవరు? వీడిపనే, అనుకొన్నాడు, యజమాని పొమ్మనకపోయిన ఆ అనుమానపు చూపులను భరించలేక ఉద్యోగం వదలుకొని మల్లా బజారు పడ్డాడు మోహన్.

ఒక మోటారు వర్కుషాపులో పనికి కుదిరేడు. మొదటి రాత్రే ఆ షాపు యజమాని పీకలదాక తాగివచ్చి మోహన్ పక్కమీదపడి దొర్లసాగేడు. మోహన్ బెదరిపోయి అర్ధరాత్రివేళ బజారుకో పడ్డాడు.

ఆతరువాత, ఒక దుకాణంలో నెలకు ఎనభై రూపాయిల జీతంమీదకు కుదురుకున్నాడు, పరవాలేదు, బతగ్గలను అనుకొన్నాడు. అలా అక్కడే చాలాకాలం గడిపేడు. నెలనెలా తండ్రికి డబ్బు పంపడం మరచిపోలేదు. ఆ దుకాణానికి తరచూ వచ్చే ఒక పెద్దమనిషిలాగ కనబడే ఒక వ్యక్తితో క్రమముగా పరిచయం పెరిగింది.

మోహన్, నీవు ఉండవలసినచోటు ఇదికాదు. నావెంట వచ్చెయ్యకూడదు. హాయిగా నాలాగే ఎందుకు బతకగూడదు అని స్నేహం మొదలెట్టాడు. అతను స్నేహం పెరిగాకా ఒకనాడు మోహన్ వెంటబెట్టుకొని, ఒక పెద్ద బంగళాకు తీసుకెళ్ళాడు. బంగళా యజమానికి అప్పగించి, మళ్ళీ వస్తానని వెళ్ళిపోయాడు, అ మిత్రుడు ఆ దుకానంలో ఏం సంపాదిస్తావు! నీలాంటి కుర్రాళ్లుండాల్సిన చోటు అదికాదు. ఇక్కడే ఉండిపో, నే చెప్పినట్లు చెయ్యి బాగుపడతావు. తెల్లవారేసరికి భాగ్యవంతుడ వయిపోగలవు అన్నాట్లు ఈప్రపంచంలో ఎవరంటే నీకు ఎక్కువ ఇష్టం అని అడిగాడా పెద్దమనిషి. (బంగళా యజమాని)

మానాన్న! అన్నాడు మోహన్. అయితే, మీ నాన్న సాక్షిగా ప్రమాణం చెయ్యి. ఎప్పుడు, ఎలాంటి పరిస్థితి

లోను, నన్ను, ఈ బంగళాను వదలివెల్లనని, చేసేడు. మోహన్. కాని వారంరోజులు తిరిగేలోగా అర్థమయిపోయింది మోహన్‌కు.

అదొక అలీబాబ గుహ అని, తను నలభై ఒకటోవాడనైపోయానని. తప్పించుకునేందుకు దారిలేదని అనుకొన్నాడు. (మనస్సులో)

ఎక్కడకు వెళ్ళినా, తనమీద కనీసం ఇద్దరేనా నిఘా వేసేవారు. ఇక చేసేదిలేక, వారిలో దొంగగా కలిసిపోయాడు. పాపం, స్వర్గం అనుకోని జీవితానికి వచ్చిన యువకుడను అని. నరకం సంప్రాప్తమైంది, నెల తిరిగేలోగా జేబులు కొట్టడంలో అఖండుడు అయిపోయాడు. ఇది ఎందువలన, పరిస్థితుల ప్రభావం వలనా !

మరోనెల గడిచేసరికి, ఆ ముటాలో వమ్మదగినవాడైపోయాడు, లీడరై, ఎన్నిజేబులుకొట్టినా ఒకసారికూడా దొరికిపోలేదు. (పోలీసులకి)

ఒకరోజు కొట్టిన పర్సులో 3000 రూపాయల నోట్లున్నాయి, మోహన్ బిజినెస్‌లో అదే మొదటి పెద్దమొత్తం.

నువ్వు ఫూల్‌వి, దొరికినదంతా పట్టుకెళ్ళి బాస్‌కిస్తుంటావు ! నీకోసం ఏం మిగిల్చుకోవేం అన్నాడు తోటిదొంగ ఒకడు. ఆ పర్సుచూపి గుటకలువేస్తూ.

మనం ఎంతకాలం కష్టపడితే మూడువేలొస్తాయి. కష్టం మనవీ, డబ్బు అంతా బాసుదేనా ! ఇపుడీ పర్సు సంగతి నీవు, నేను చెపితేగానీ, బాస్‌కి ఎలా తెలుస్తుంది, అనికూడ అన్నాడు, ఆ దొంగమిత్రుడు. ఆలోచనపడ్డాడు, మోహన్. ఇల్లు, తండ్రీ, గుర్తుకొచ్చారు, మూడువేలు, ఎన్నిమందులు, ఎన్నిపళ్ళు, పెద్ద డాక్టరుకూడా వస్తాడు, మరుక్షణం ఇంటికివెళ్ళే బండి ఎక్కాడు, సరాసరి. తండ్రి మంచంమీద వాలాడు.

బోడిగావుంది ఇల్లు. తల్లిలేదు, మంచంలో అస్థిపంజరంలాగ పడిఉన్నాడు తండ్రి. తాతలనాటి నౌకరు కనిపెట్టుకొన్నాడు, అమ్మేది, అని అడిగేడు నౌకరుని. మౌనమే సమాధానం, మోహన్ గుర్తుకొచ్చాడు తండ్రికి. నాన్న, నాన్న ! మెల్లిగా కళ్ళు తెరిచాడు తండ్రి.

నేను వచ్చాను నాన్న. ఇలా అయిపోయావేం నాన్న. నేను నెలనెలా పంపినడబ్బు అందలేదా ! ఇదిగో చూడు. నీకోసం ఎంతడబ్బు తెచ్చాను. మనం వెంటనే మరో మంచిచోటుకు పోదాం. మంచిడాక్టరును పెట్టుకొందాము.


చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము !




నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.

**అన్నివిధములైన కలర్ కమలములూ**
**మా వద్ద దొరుకును.**

మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును.

వివరములకు :

**Phone No. 27468**

**Novel Diamond Works**

**WEST RANI STREET. : : TIRUCHIRAPALLI-620 008.**

నీకు చాల తొందరగా నయం అయిపోతుంది నాన్న, అంటూ నోట్లకట్లను తండ్రి కళ్ళముందు ఆడించాడు.

కాని, తండ్రి ఆనందించినట్టు లేదు. అసలే బిగుసుకు పోయిన అతని ముఖము కఠినముగా మారిపోయింది. నీ కెక్కడిది ఈడబ్బు, కష్టంమీద అడిగేడు తండ్రి.

తలవంచుకొన్నాడు. మోహన్ ! ఎవరిచ్చారు ? ఎవరూ ఇవ్వలేదు ? అంటే దొంగతనం చేసావు. మాట్లాడలేదు. నీవు దొంగవై పోయావు, నీమీద ఎన్నో ఆశలు పెట్టు కొన్నాను. ఇందుకేనా నేనిన్నాళ్ళు బ్రతికివున్నాను?

అయ్యో, బాబు. నన్నువిడచిపెట్టు. స్వర్గం అనుకోని. జీవితము మొదలుపెట్టి నరకంలోకి దిగాను. ఆఖరికి జీవితం దొంగగా మారిపోయింది. సమాజము బతుకు తెరువు చూపించలేకపోయింది, అని వాపోయాడు.

మోహన్ బాధతోను, అవమానంతోను, అరచేతులో మొహం దాచుకొని తండ్రిమీదకు వాలిపోయాడు. నన్ను క్షమించు నాన్న. ఇపుడేవెళ్ళి ఈడబ్బు పట్టుకెళ్ళి ఇచ్చొ స్తాను. ఇంకెన్నడు ఇలాంటిపనులు చేయను అని హామీ యిచ్చాడు. తండ్రి మాట్లాడలేదు. తేరుకుని చూసేసరికి కట్టెలా బిగుసుకుపోయింది తండ్రిశరీరం. చల్లగా తగి లింది మోహన్‌కు, తండ్రి చనిపోయాడు.

ఈప్రపంచమే శూన్యమనిపించింది మోహన్‌కి. తండ్రికి అంత్యక్రియలుచేసి, ఏకాకిగా స్మశానములో నిలబడ్డ మోహన్‌కి, ఈ ప్రపంచంలో తనింకా ఎందుకు—ఎవరి కోసం జీవించాలో అర్థమయింది కాదు. పర్సు, అందులో 3000 రూ. పట్టుకొని తిన్నగా పోలీసుస్టేషన్‌కు నడిచేడు.

ఇది సార్ నాజీవితం. చెప్పండి, ఇనస్పెక్టర్. నా తండ్రికోసం నేను దొంగగా మారాను. నన్ను ఈ సమాజం గుర్తించలేదు. తిండి పెట్టలేదు. స్వర్గం అనుకొని నడిచిన నేను నరకంలో బడ్డాను. నన్ను ఏం చేస్తారో చేయండి. అని తన విషాదగాథ చెప్పాడు.

* * *


మర్నాడు కోర్టులో జడ్జి, మోహన్‌ని బాలనేరస్థుల శిక్ష ణాలయంలోకి పంపించేరు. మోహన్ 'చీకటి జీవితము' వెలుగుగా మారింది.


SEI

* మోటారులు, * పంపులు, * మోనోబ్లాకులు

వ్యవసాయానికి, పరిశ్రమలకు

అత్యుత్తమమైనది.




తయారించువారు :

సదరన్ ఇంజినీరింగ్

ఇండస్ట్రియల్స్

343, అవనాశి రోడ్డు-కోయంబత్తూరు-641 037.

★

బ్రాంచీలు :

30, తంబుచెట్టి వీధి, మదరాసు - 600 001.

88, అరుణాచల ఆచారి వీధి, సేలం-636 001.

దక్షిణ ప్రాంతానికి విక్రయ ఏజెంట్లు :

గార్డన్ & డ్రాఫె ఏజెన్సీస్ (ప్రై) లిమిటెడ్.

7/21, బీచ్ రోడ్డు, మద్రాసు - 600 001.